ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

రామంతాపూర్‌ : కామాక్షిపురంలోని సంజీవ ఆంజనేయ కాశీ విశ్వనాథ దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన జరిగింది. శుక్రవారం గణపతిపూజ, అంకురార్పణ, అఖండ దీప స్థాపన వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధ్యక్షుడు గాదె నాగరాజు, ప్రధాన కార్యదర్శి జగాల బాలాచారి, కోశాధికారి కృష్ణారావు, కార్యనిర్వాహణ కార్యదర్శి అంజయ్య పటేల్‌, అశోక్‌రాజ్‌ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో రాజకీయాలొద్దు !



మాట్లాడుతున్న కార్పొరేటర్‌ శ్రవణ్‌

మల్కాజిగిరి: మల్కాజిగిరి డివిజన్‌ అభివృద్ధిలో రాజకీయాలు వద్దని కార్పొరేటర్‌ శ్రవణ్‌ అన్నారు. డివిజన్‌ పరిధిలోని సర్దార్‌పటేల్‌నగర్‌ ప్రాంతంలో ఇంజినీరింగ్‌ విభాగం అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం జీహెచ్‌ఎంసీలో నిధుల కొరత ఉన్నప్పటికీ ముంపు సమస్య పరిష్కారానికి సుమారు రూ. 59 లక్షలతో నాలా నిర్మాణ పనులు చేపట్టామన్నారు. గత ప్రభుత్వ హయాంలో రెండు పర్యాయాలు కార్పొరేటర్లుగా ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు పనిచేసినా నాలా నిర్మాణం జరగలేదన్నారు. ప్రస్తుతం పనులు జరుగుతుంటే స్వార్థ రాజకీయాల కోసం అడ్డుకోవడం తగదన్నారు. 'నాలా నిర్మాణం జరిగితే బతుకమ్మ ఆడతారా.. అని ఎగతాళి చేస్తున్నారని' ఇది మహిళలను కించపరిచినట్లేనన్నారు. ఈఈ లక్ష్మణ్‌, డీఈ మహేష్‌, ఏఈ నవీన్‌, వర్క్‌ ఇన్‌స్పెక్టర్‌ రమేష్‌ తదితరులు పాల్గొన్నారు

యాంటీ బయాటిక్స్‌ వాడకాన్ని తగ్గించాలి

మల్లాపూర్‌: డాక్టర్‌ పర్యవేక్షణ లేకుండా యాంటీ బయాటిక్స్‌ వాడటం మంచిది కాదని మన్నా బయోటెక్‌ మేనేజింగ్‌ డైరెక్టర్‌ డాక్టర్‌ చతుష్య అన్నారు. శుక్రవారం నేషనల్‌ సైన్స్‌ డే సందర్భంగా యాంటీ మైక్రోబియల్‌ రెసిస్టన్స్‌ నాచారంలో మన్నా బయెటిక్‌ సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పోషక, సమతుల్యం ఆహారాన్ని తీసుకోవడంతో సహజమైన రోగ నిరోధక శక్తిని పెంపొందించుకోని ఆహారాన్ని ఔషధంగా మలచుకోవాలని సూచించారు. ర్యాలీలో సంస్థ ఫైనాన్స్‌ డైరెక్టర్‌ రూపకుమార్‌, అకడమిక్‌ డైరెక్టర్‌ మునికుమార్‌, మానస వినీల ప్రోగామ్‌ మేనేజర్‌ భరత్‌కుమార్‌ తదితరులు పాల్గొన్నారు.

నిధులు కేటాయించండి

మల్లాపూర్‌: నాచారం డివిజన్‌లోని పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని శుక్రవారం ఈస్ట్‌ జోనల్‌ కమిషనర్‌ హేమంత్‌ కేశవ్‌ పాటిల్‌కు నాచారం కార్పొరేటర్‌ శాంతిసాయిజెన్‌శేఖర్‌ వినతిపత్రం అందజేశారు. నాచారం వార్డు కార్యాలయాలనికి లిఫ్ట్‌ సౌకర్యం లేకపోవడంతో ప్రారంభించలేదని తక్షణమే లిఫ్ట్‌ ఏర్పాటుకు నిధులు కేటాయించాలని కమిషనర్‌ను కోరారు. డివిజన్‌లో 4 ఓపెన్‌జిమ్‌లు ఏర్పాటు చేయాలని కోరారు.

ఘనంగా టైలర్స్‌ డే

అల్వాల్‌: లోతుకుంటలోని మేరు సంఘం కార్యాలయంలో శుక్రవారం టైలర్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా కుట్టుమిషన్‌ కనిపెట్టిన విలియమ్స్‌ హోవే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీనియర్‌ టైలర్లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అధ్యక్షులు రాపర్తి చంద్రశేఖర్‌, ప్రధాన కార్యదర్శి వెంకటేష్‌, కోశాధికారి బత్తుల కరణ్‌, ఉపాధ్యక్షులు మాడిశెట్టి బాలయ్య, సత్యనారాయణ, రామగిరి గోపాల్‌, కార్యదర్శులు కీర్తి గణేష్‌, రాపర్తి కరుణాకర్‌, కీర్తి సుధాకర్‌, బాలనర్సయ్య, ప్రభాకర్‌, శంకర్‌, శేఖర్‌, శ్రీనివాస్‌, సాయితేజ, శ్రీనాథ్‌, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన ఫలితాలే లక్ష్యం

పదోతరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు ఉప్పల్‌, కాప్రా, మల్కాజిగిరి, అల్వాల్‌ మండలాల విద్యాధికారులు తెలిపారు. పాఠ్యాంశాల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని పేర్కొన్నారు. డిసెంబర్‌ నాటికల్లా సిలబస్‌ను పూర్తిచేసి జనవరి నుంచి రివిజన్‌ ప్రారంభించామన్నారు. గతేడాది ఫలితాలు ఎలా ఉన్నా ఈసారి మాత్రం పట్టుదలగా ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషి చేస్తున్నట్లు స్పష్టం చేశారు.

– ఉప్పల్‌, మల్కాజిగిరి జోన్‌ బృందం

టెన్త్‌ విద్యార్థులకు స్పెషల్‌ క్లాస్‌ల నిర్వహణ

- పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థులు
- గ్రేడింగ్‌ లేకపోవడంతో మార్కులపై దృష్టి
- 40 రోజుల స్టడీ ప్లాన్‌

కాప్రా/ఉప్పల్‌: ఉప్పల్‌ మండల పరిధిలో 31 పరీక్షా కేంద్రాలు ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో 6 కేంద్రాలు 6, ప్రైవేట్‌ పాఠశాలలో 25 కేంద్రాలు.

◆ మండల పరిధిలో పరీక్ష రాసే విద్యార్థులు 6291 మంది ఉన్నారు. వీరిలో ప్రభుత్వ పాఠశాలల్లో 709 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. 339 మంది బాలురు ఉండగా.. 370 మంది బాలికలు పరీక్షలకు హాజరుకానున్నారు.

◆ నాగోల్‌ జెడ్పీహెచ్‌ఎస్‌ ఇంగ్లిష్‌ మీడియంలో 126 మంది విద్యార్థులు ఉండగా.. తెలుగు మీడియం 31 మంది ఉన్నారు. రామంతాపూర్‌లో ఇంగ్లిష్‌ మీడియం విద్యార్థులు 107 మంది ఉండగా.. తెలుగు మీడియం లేదు.

◆ ఉప్పల్‌ జెడ్పీహెచ్‌ఎస్‌లో ఇంగ్లిష్‌ మీడియం 114 మంది విద్యార్థులు ఉండగా.. తెలుగు మీడియంలో 25 మంది విద్యార్థులు ఉన్నారు.

◆ కొత్తపేటలో జిల్లా పరిషత్‌ స్కూల్‌లో ఇంగ్లిష్‌ మీడియంలో 102 మంది విద్యార్థులు ఉండగా.. తెలుగు మీడియంలో 32 మంది ఉన్నారు.

◆ మల్లాపూర్‌ జెడ్పీహెచ్‌ఎస్‌లో 111 మంది విద్యార్థులు ఇంగ్లిష్‌ మీడియంలో ఉన్నారు. హబ్సిగూడ జిల్లా పరిషత్‌ స్కూల్‌లో 29 మంది విద్యార్థులు తెలుగు మీడియంలో ఉన్నారు.

◆ తిరుమలనగర్‌ ఎంపీహెచ్‌ఎస్‌లో 20 మంది విద్యార్థులు తెలుగు మీడియంలో ఉన్నారు. ఎంపీహెచ్‌ఎస్‌ చిలుకానగర్‌లో 39 మంది ఇంగ్లిష్‌ మీడియంలో ఉండగా.. తెలుగు మీడియంలో ఐదుగురు విద్యార్థులు మాత్రమే ఉన్నారు.

కాప్రా మండల పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లో 4, ప్రైవేట్‌ పాఠశాలలో 17 కేంద్రాలు ఉన్నాయి. మండల పరిధిలో 4500 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు.

◆ గతేడాది 2023–24 విద్యాసంవత్సరంలో 86 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా.. ఈసారి మరింత మెరుగైన ఫలితాలు సాధించాలనే ప్రణాళికతో విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నామన్నారు.

◆ ప్రస్తుత విద్యా సంవత్సరం కాప్రా జెడ్పీ హైస్కూల్‌ నుంచి 126 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారు. ఇందులో ఇంగ్లిష్‌ మీడియం 87 మందిలో బాలురు 51 మంది, బాలికలు 36 మంది ఉన్నారు. తెలుగు మీడియం చదువుతున్న 39 మందిలో బాలికలు 18 మంది, బాలురు 21 మంది ఉన్నారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి..

స్కూల్‌లో 126 మంది విద్యార్థులను గ్రూపులుగా విభజించి స్పెషల్‌ క్లాసులు నిర్వహిస్తున్నారు. మెరిట్‌, ఆవరేజ్‌, బిలో ఆవరేజ్‌ ఇలా విద్యార్థులను గుర్తించి ఆవరేజ్‌, బిలో ఆవరేజ్‌ విద్యార్థులపై మరింత దృష్టి పెట్టి బోధన అందిస్తున్నారు. కాప్రా మండల పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో 750 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని మండల విద్యాధికారి బాపురెడ్డి తెలిపారు.

విద్యార్థులకు తెలియకుండా..

విద్యార్థులను గ్రూపులుగా విభజించారనేది వారికి కూడా తెలియకుండా ప్రత్యేక దృష్టి పెట్టారు. తాము ఆవరేజ్‌, బిలో ఆవరేజ్‌ అని విద్యార్థికి తెలిస్తే డిస్కరేజ్‌ చేసినవాళ్లమవుతామని, ఆ ఆలోచన వారిలో కలగకుండా ఉపాధ్యాయులే వారిని దృష్టిలో పెట్టుకుని స్పెషల్‌ కేర్‌ తీసుకుంటున్నారు.



మల్కాజిగిరి, అల్వాల్‌ మండలాల్లో..

మల్కాజిగిరి/అల్వాల్‌: మరో 20 రోజుల్లో పదోతరగతి పరీక్షలు ప్రారంభంకానున్నాయి. ప్రతి ఏటా ఉత్తీర్ణతలో ఉండే గ్రేడింగ్‌ విధానం కాకుండా ఈసారి మార్కులు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించడానికి మండల విద్యాధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు యాక్షన్‌ ప్లాన్‌ సిద్ధం చేసుకున్నారు.

◆ మల్కాజిగిరి మండలంలో 6 ప్రభుత్వ పాఠశాలల నుంచి 417 మంది విద్యార్థులు, అల్వాల్‌ మండలంలో 6 ప్రభుత్వ పాఠశాలల నుంచి 328 విద్యార్థులు ఈసారి పది పరీక్షలు రాయనున్నారు.

◆ పది పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసేందుకు పక్కా యాక్షన్‌ ప్లాన్‌ను అమలు చేస్తున్నారు. విద్యాశాఖ ఆదేశాల మేరకు జనవరి 20వ తేదీ నుంచి మార్చి 15వ తేదీ వరకు (సెలవు రోజులు మినహాయించి) 40 రోజులు సబ్జెక్టుల వారీగా చదవడానికి ప్రణాళికను రూపొందించారు. ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్‌ ద్వారా విద్యార్థులను సిద్ధం చేస్తున్నారు. ప్రభుత్వం కూడా సాయంత్రం పూట విద్యార్థులకు స్నాక్స్‌ అందజేయాలని నిర్ణయించడంతో ఆ ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే జిల్లా శాఖ ద్వారా ఓసారి ప్రీ ఫైనల్‌ పరీక్ష రాసిన విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ప్రీ ఫైనల్‌ పరీక్షకు సిద్ధమవుతున్నారు.

మార్కులతో ప్రత్యేక కార్యాచరణ..

ఈసారి గ్రేడింగ్‌ విధానానికి స్వస్తి పలికి మార్కులు కేటాయించాలన్న ప్రభుత్వ నిర్ణయంతో మండల విద్యాధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. మార్కులు ఎక్కువ రావాలంటే విద్యార్థులు సమర్థవంతంగా చదివితేనే సాధ్యమవుతుందన్న కోణంలో ఉపాధ్యాయులకు సైతం ఓరియంటేషన్‌ ప్రోగ్రామ్‌ నిర్వహించారు. వెనుకబడిన వారిని మూడు గ్రూపులుగా విభజించి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.



విద్యార్థులకు డిజిటల్‌ క్లాసులు



పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులు

వందశాతం ఉత్తీర్ణతే ధ్యేయం..



గత రెండు నెలల నుంచి ఉదయం సాయంత్రం అదనపు తరగతులు నిర్వహించి ఎవరూ ఏ సబ్జెక్టులో వెనుకబడ్డారో గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. వందశాతం లక్ష్యంగా కృషి జరుగుతోంది. తల్లిదండ్రులు ఈనెల రోజులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. విద్యార్థులు ఒత్తిడికి తగ్గించుకునేందుకు సెల్‌ ఫోన్‌లో ఆడటం కాదని, కొద్దిసేపు గ్రౌండ్‌లో ఆటలు ఆడితే ఒత్తిడి తగ్గుతుంది.

– రామారావు, ఎంఈఓ

90 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేస్తున్నాం..



ఈ ఏడాది పదోతరగతిలో 90 శాతానికిపైగా ఉత్తీర్ణతే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. ప్రస్తుతం నిర్వహిస్తున్న స్పెషల్‌ క్లాసులతో విద్యార్థులు మరింత రాటుదేలేలా ర్పిదిద్దుతున్నాం. బోధనలో మార్పులు చేస్తూ విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి మెరుగైన ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దుతున్నాం. గతేడాది 86 శాతం కంటే మెరుగైన ఫలితాలు సాధించేలా 90 శాతానికిపైగా లక్ష్యంగా పెట్టుకున్నాం. అది తప్పక సాధిస్తామనే నమ్మకం ఉంది.

– శ్రీనివాస్‌బాబు, ఇన్‌చార్జ్‌ హెచ్‌ఎం, కాప్రా జెడ్పీ హైస్కూల్‌

ఉత్తీర్ణత శాతం పెంచుతాం



ఈసారి గ్రేడింగ్‌ విధానం లేకపోవడంతో విద్యార్థులు అధిక మార్కులు సాధించడానికి చర్యలు తీసుకుంటున్నాం. గతేడాది కంటే ఉత్తీర్ణత శాతం పెంచుతామనే నమ్మకం ఉంది. ఉపాధ్యాయులకు ఓరియంటేషన్‌ ప్రోగ్రామ్‌ ఇవ్వడం జరిగింది. దీనివల్ల మరింత మెరుగైన శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. విద్యార్థులపై నిరంతర పర్యవేక్షణ కోసం మ్యాపింగ్‌, వేకప్‌కాల్‌ విధానం కూడా అమలు చేస్తున్నాం.

– అంబటి సురేష్‌, మల్కాజిగిరి మండల విద్యాధికారి

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



బస్తీ దవాఖానాను సందర్శించిన ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్‌ ప్రభుదాస్‌

కుషాయిగూడ: బస్తీ దవాఖానాల్లో పేదలకు మెరుగైన వైద్యసేవలందించాలని ఉప్పల్‌ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. హెచ్‌బీకాలనీ వార్డు కార్యాలయంలోని బస్తీ దవాఖానాను శుక్రవారం కార్పొరేటర్‌ ప్రభుదాస్‌తో కలిసి ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న మందులను ఆయన పరిశీలించారు. నిత్యం రోగుల తాకిడిపై ఆరా తీశారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలన్నది బస్తీ దవాఖానాల ప్రధాన ఉద్దేశమన్నారు. ఆ దిశగా వైద్యులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. మాజీ కార్పొరేటర్‌ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, గుమ్మడి జంపాల్‌రెడ్డి, డాక్టర్‌ పల్లవి, ఆశావర్కర్‌ తార తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన స్వచ్ఛత పఖ్వాడా మహోత్సవాలు



కుషాయిగూడ: ఈనెల 16న కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ ఎలక్ట్రానిక్స్‌ కార్పొరేషన్‌ ఆఫ్‌ ఇండియా లిమిటెడ్‌ (ఈసీఐఎల్‌)లో ప్రారంభమైన స్వచ్ఛత పఖ్వాడా మహోత్సవాలు శుక్రవారం ముగిశాయి. గతవారం రోజులుగా స్వచ్ఛతపై అనేక కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ముగింపు కార్యక్రమంలో స్వచ్ఛతా పఖ్వాడాను విజయవంతం చేసిన కార్మికులు, ఉద్యోగులు, విద్యార్థులను యాజమాన్యం అభినందించి అవార్డులను అందజేసింది. అనంతరం సైన్స్‌డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐఐటీ ప్రొఫెసర్‌ డాక్టర్‌ రఘురెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై 'ది సినర్జీ ఆఫ్‌ ఏఐ ఎడ్జ్‌ కంప్యూటింగ్‌ అండ్‌ సిస్టమ్‌ ఆర్కిటెక్చర్‌' పవర్‌పాయింట్‌ ప్రదర్శన నిర్వహించి సైన్స్‌ విశిష్టతను తెలియజేశారు. అజయన్‌ కన్సల్టింగ్‌ ముంబాయి సీటీఓ కృష్ణకాంత సాహా ఇండస్ట్రీ ఏఐ వినియోగంపై అవగాహన కల్పించారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి



ఎంపీ ఈటలకు వినతిపత్రం ఇస్తున్న ఔట్‌సోర్సింగ్‌ ఉద్యోగులు

అల్వాల్‌: జీతాల పెంపు, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ అల్వాల్‌ సర్కిల్‌ ఔట్‌సోర్సింగ్‌ ఉద్యోగులు శుక్రవారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఏజెన్సీ వ్యవస్థ ఎత్తివేసి కార్పొరేషన్‌ ద్వారా జీతాల చెల్లింపు, హెల్త్‌కార్డులు, జీతాలపెంపు, ఉద్యోగ భద్రత కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అల్వాల్‌ సర్కిల్‌ ఔట్‌సోర్సింగ్‌ ఎంప్లాయీస్‌ యూనియన్‌ అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్‌, ప్రధాన కార్యదర్శి బీఐ.శ్రీనివాస్‌, ఉపాధ్యక్షులు పురుషోత్తం, విష్ణువర్ధన్‌రెడ్డి, సతీష్‌, జానీ తదితరులు పాల్గొన్నారు.

వరల్డ్‌ విజన్‌ సేవలు ప్రశంసనీయం

కుషాయిగూడ: పేదలకు తమవంతు సాయం అందించాలనే గొప్ప ఆశయంతో సేవా కార్యక్రమాలు చేపట్టిన వరల్డ్‌ విజన్‌ సంస్థ సేవలు ప్రశంసనీయమని ఉప్పల్‌ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. వరల్డ్‌ విజన్‌ సంస్థ మీర్‌పేట్‌–హెచ్‌బీ కాలనీ డివిజన్‌లోని కై లాసగిరి, చైతన్యనగర్‌, రాజీవ్‌నగర్‌ వంటి స్లమ్స్‌లో గత 30 ఏళ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. వరల్డ్‌ విజన్‌ తన సేవల ముగింపు సందర్భంగా శుక్రవారం రాజీవ్‌నగర్‌లో ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పేదలు నివసించే బస్తీల్లో సేవా కార్యక్రమాలను చేపడుతూ వారిలో చైతన్యం నింపిన తీరు అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో వరల్డ్‌ విజన్‌ సంస్థ ముందుకు సాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్పొరేటర్‌ ప్రభుదాస్‌, మాజీ కార్పొరేటర్‌ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్‌ నేతలు జంపాల్‌ రెడ్డి, సంస్థ ప్రతినిధులు పద్మారెడ్డి, శ్యాంసన్‌, శ్యామలాదేవి, జ్యోతి, నరేష్‌, కృష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

పార్కుల అభివృద్ధికి కృషి

మల్కాజిగిరి: డివిజన్‌ పరిధిలోని పార్కులను అభివృద్ధి చేస్తామని ఈస్ట్‌ ఆనంద్‌బాగ్‌ డివిజన్‌ కార్పొరేటర్‌ ప్రేమ్‌కుమార్‌ అన్నారు. సీఫెల్‌ కాలనీలో సుమారు రూ.11 లక్షలతో జరుగుతున్న పార్కు ప్రహరీ నిర్మాణం, సుందరీకరణ పనులను ఆయన పరిశీలించారు. కార్పొరేటర్‌ మాట్లాడుతూ.. కాలనీల్లో ప్రజలు సేదతీరేందుకు ఇప్పటికే ఉన్న పార్కులను అభివృద్ధి చేస్తామన్నారు. ప్రభుత్వ స్థలాలు ఖాళీగా ఉంటే వాటిలో పార్కుల నిర్మాణానికి ప్రాధాన్యతనిస్తామన్నారు. ఏఈ శ్రీకాంత్‌, వెంకటేష్‌, కిషోర్‌, గణేష్‌, ఓంరాజ్‌, చంద్రకాంత్‌, పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.



ప్రతిభను గుర్తించేందుకు ' సైన్స్‌ ఫెయిర్‌'

జాతీయ సైన్స్‌ దే సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. శుక్రవారం బోడుప్పల్‌, కాప్రా, కుషాయిగూడ, రామంతాపూర్‌ పరిధిలోని పలు పాఠశాలల విద్యార్థులు తమ ఆవిష్కరణలతో ఆకట్టుకున్నారు. చంద్రయాన్‌–3, జీర్ణక్రియ వ్యవస్థ, వరదనీటి నియంత్రణ, వాటర్‌సర్కిల్‌, నీటిశుద్ధి ప్రతిమలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులంతా సీవీ రామన్‌ను ఆదర్శంగా తీసుకుని సైన్స్‌ రంగంలో నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు.



కాప్రా జెడ్పీ హైస్కూల్‌ సైన్స్‌ ఫెయిర్‌లో విద్యార్థులు



చంద్రయాన్‌–3 నమూనాతో చిన్నారులు



పల్లవి ప్రొగ్రెసివ్‌ హైస్కూల్‌లో..



నమూనాను తిలకిస్తున్న డైరెక్టర్‌ అనిల్‌ అయ్యంగార్‌



బాలభారతిలో వైజ్ఞానిక ప్రదర్శన

నేడు విద్యుత్‌ ఉండని ప్రాంతాలు

బోడుప్పల్‌: వివేకానందనగర్‌ ఫీడర్‌ పరిధిలో పలు కాలనీల్లో శనివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్‌ సరఫరాను నిలిపేస్తున్నట్లు ఏఈ వేణుగోపాల్‌ ఓ ప్రకటనలో తెలిపారు. మణికంఠనగర్‌, వివేకానందనగర్‌, శ్రీలక్ష్మీనగర్‌, లెక్చరర్స్‌ కాలనీ, ఎస్‌ఐఎస్‌ కాలనీ ఐఐసిటీకాలనీ, భీమ్‌రెడ్డినగర్‌, అశోక్‌నగర్‌, గ్రీన్‌ సిటీ కాలనీ, అనఘాపురి కాలనీల్లో విద్యుత్‌ సరఫరా ఉండదన్నారు. అంజయ్య ఎన్‌క్లేవ్‌, వెంకట్‌రెడ్డి నగర్‌, ఎస్‌బీఆర్‌ కాలనీ, టెలిఫోన్‌ కాలనీ, రాజలింగం కాలనీ ఫేస్‌1,2, సూరజ్‌నగర్‌, మహాలక్ష్మీనగర్‌ కాలనీల్లో ఉదయం 10.30 గంటల నుంచి 11.30 గంటల వరకు కరెంటు ఉండదన్నారు.

చెంగిచర్ల ఫీడర్‌ పరిధిలో..

మేడిపల్లి: ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు క్రాంతి కాలనీ, ద్వారకానగర్‌, శివదుర్గనగర్‌ కాలనీల్లో విద్యుత్‌ సరఫరా ఉండదని ఏఈ హరినాథ్‌ ప్రకటించారు. పీఅండ్‌టీ కాలనీ, కమలానగర్‌, భరత్‌పురి కాలనీ, సుమరెసిడెన్సీ, అయోధ్యనగర్‌ కాలనీల్లో ఉదయం 12.30 గంటల నుంచి 2.30 వరకు, పీఅండ్‌టీ కాలనీ, బుద్ధానగర్‌, మల్లికార్జున్‌నగర్‌, శివగణేష్‌నగర్‌, ఎంఎల్‌ఆర్‌ కాలనీ, అక్షయ్‌నగర్‌ కాలనీల్లో మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు విద్యుత్‌ సరఫరా ఉండదన్నారు.

రామంతాపూర్‌ : విద్యుత్‌ సబ్‌స్టేషన్‌ పరిధిలోని వెంకట్‌రెడ్డినగర్‌ ఫీడర్‌ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 11 గంటల నుంచి 11.30 గంటల వరకు రామంతాపూర్‌ కాలనీ, గోకుల్‌నగర్‌, ఇందిరానగర్‌ మెయిన్‌ రోడ్డులో విద్యుత్‌ సరఫరా ఉండదని, గణేష్‌నగర్‌ ఫీడర్‌ మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంట వరకు హోమియోపతి హాస్పిటల్‌, దూరదర్శన్‌ ఏటీఐ పరిసర ప్రాంతాల్లో విద్యుత్‌ సరఫరా ఉండదన్నారు.

ఉప్పల్‌: హబ్సిగూడ వీధి నంబర్‌–8 ఐఎస్‌ఐ ఫీడర్‌ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 11.30 నుంచి 12 గంటల వరకు రవీంద్రానగర్‌ లేన్‌ నంబర్‌– 5 నుంచి 27 వరకు 11కేవి రవీంద్రానగర్‌ ఫీడర్‌ మరమ్మతుల కారణంగా ఉదయం 10.30 నుంచి 11 గంటల వరకు జేఎస్‌ఎన్‌కాలనీ, ఎస్‌ఎస్‌ నగర్‌, మహేశ్వరీనగర్‌లో విద్యుత్‌ సరఫరా ఉండదని ఏఈ గణేష్‌ తెలిపారు.

అల్వాల్‌: విద్యుత్‌ ఫీడర్ల మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్‌ సరఫరా ఉండదని అధికారులు తెలిపారు. మచ్చబొల్లారం సబ్‌స్టేషన్‌ 11కేవీ రాధా సత్సంగ్‌ ఫీడర్‌ పరిధిలో శనివారం ఉదయం 10.30 నుంచి 11 గంటల వరకు రుక్మిణీ ఎన్‌క్లేవ్‌, పెద్ది పర్మారెడ్డి కాలనీ, సంజీవ్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌, గణేష్‌ ఎన్‌క్లేవ్‌, రాయల్‌ ఎన్‌క్లేవ్‌, రామ్‌దేవ్‌బాబా టెంపుల్‌, లక్ష్మీనగర్‌, 11కేవీ బాలాజీ రైస్‌ మిల్‌ ఫీడర్‌ పరిధిలో మధ్యాహ్నం ఒంటి గంట నుండి 1.30 వరకు మచ్చబొల్లారం, లాల్‌రెడ్డి ఎన్‌క్లేవ్‌, సెలెక్ట్‌ టాకీస్‌, రుక్మిణీ ఎన్‌క్లేవ్‌, 11కేవీ మధురాఎన్‌క్లేవ్‌ ఫీడర్‌ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్‌ సరఫరా ఉండదని, భూదేవినగర్‌ సబ్‌స్టేషన్‌ 11కేవీ శాస్త్రీనగర్‌ ఫీడర్‌ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి 11.30 వరకు టీచర్స్‌ కాలనీ, గన్‌రాక్‌ విలేజ్‌ , ముత్యంరెడ్డి నగర్‌, శివనగర్‌, టెలికాం కాలనీ, సన్‌రైస్‌ ఎన్‌క్లేవ్‌, హేమనగర్‌, పద్మావతి కాలనీ, కానాజిగూడ ప్రాంతాల్లో విద్యుత్‌ సరఫరా ఉండదన్నారు.

బోడుప్పల్‌: సమ్మర్‌ యాక్షన్‌ ప్లాన్‌ కారణంగా సాయినగర్‌ సబ్‌స్టేషన్‌ పరిధిలో శనివారం పలు కాలనీల్లో విద్యుత్‌ సరఫరా ఉండదని ఏఈ వినయ్‌ కుమార్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి 3 గంటల వరకు ఆర్‌ఎస్‌ఎస్‌ కాలనీ, ఆర్‌ఎస్‌ఎస్‌ రాయల్‌ మెడోస్‌, ఆర్‌ఎస్‌ఎస్‌ డ్రీమ్‌ హోమ్స్‌, అమ్మసాని వెంకట్‌రెడ్డి కాలనీ, పద్మావతి కాలనీల్లో విద్యుత్‌ సరఫరా ఉండదన్నారు.